DD9 వార్త

తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com

సంపుటి : 01 సంచిక : 152 సోమవారం, 19, 2026 , పేజీలు - 06 వెల : 3/-


**మంచిమాట**

మంచిమాట దానం లాంటిది, ప్రతిఫలంగా పుణ్యాన్ని అందిస్తుంది. చెడ్డమాట అప్పులాంటిది, ప్రతిగా వడ్డీ చెల్లించాల్సి వస్తుంది.

# పొగమంచు వల్ల హృదయ విదారకంగా టెకీ మరణం



**గ్రేటర్ నొయిడా, జనవరి 18:** దట్టమైన పొగమంచు కారణంగా శుక్రవారం రాత్రి గ్రేటర్ నొయిడా సెక్టార్ 150లో జరిగిన దారుణమైన రోడ్డు ప్రమాదంలో 27 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ యువరాజ్ మెహతా మృతి చెందాడు. గురుగ్రామ్‌లోని డన్‌హమ్బీ ఇండియాలో పనిచేస్తున్న యువరాజ్ శుక్రవారం రాత్రి ఆఫీస్ నుంచి ఇంటికి వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగిం ది.పొగమంచు వల్ల వెలుతురు చాలా తక్కువగా ఉండటం, స్ట్రీట్ లైట్స్ కాంతులు, రిఫ్లెక్టర్లు లేకపోవడం కారణంగా యువరాజ్ తన గ్రాండ్ విటారా వాఖను షార్ప్ టర్న్ తీసుకుంటుండగా రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజ్ బౌండరీ వాల్‌ను ఢీకొట్టాడు.

## వైఎస్ఆర్ మీద కోపంతోనే నన్ను ఇలా చేస్తున్నారు

# ఆ గద్దలను రానివ్వను


- ఆ పత్రికలో అడ్డగోలు రాతలు
- ఆయన మీద కోపాన్ని నామీద చూపిస్తున్నారు
- నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలు రాశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం
- ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని వెల్లడి



**హైదరాబాద్ :** సింగరేణి బొగ్గు గనుల టెండర్ల వ్యవహారంలో తన పేరును బయ టకు తీయటంపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర్మార్క ఒక ప్రముఖ మీడియా సంస్థ కథనంపై అత్యంత ఘా టుగా స్పందించారు. సింగరేణి బొగ్గు గనుల టెండర్ల వ్యవ హారంలో తన పేరును ప్రస్తావిస్తూ సదరు పత్రికా యజమాని రాసిన కథనాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తాను రాజకీ యాల్లోకి వచ్చింది ఆస్తులు సంపాదించడానికో, పదవుల కోసమో కాదని, ప్రజల ఆస్తులను కాపాడటమే తన పరమావధి అని ఆయన స్పష్టం చేశారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సమాజంలోని వనరులను ప్రజల ందరికీ సమానంగా పంచాలనే ఆశయంతోనే తాను ప్రజా జీవితంలోకి వచ్చానని తెలిపారు. సింగరేణి అనేది కేవలం ఒక సంస్థ కాదని, అది తెలంగాణ ప్రజల ఆస్తి, రాష్ట్ర ప్రజల ఆత్మ అని ఆయన అభివర్ణించారు. ప్రజలను పీక్కుతింటున్న గద్దల నుంచి ప్రభుత్వ ఆస్తులను రక్షించడానికే తాను ఈ బాధ్యతలో ఉన్నానని చెప్పారు. తాను ఇక్కడ ఉన్నంత కాలం ఏ ఒక్క గద్దను కూడా సింగరేణి దరిదాపుల్లోకి రానివ్వనని ఆయన హెచ్చరించారు.సదరు మీడియా సంస్థ రాసిన టెండర్ల ఆరోపణలపై భట్టి విక్రమార్క సాంకేతిక వివరణ ఇచ్చారు. టెండర్లను పిలిచేది సింగరేణి సంస్థ, దాని బోర్డు అని, నిబంధనలను కూడా సంస్థే ఖరారు చేస్తుందని ఇందులో మంత్రి ప్రమేయం ఉండదని ఆయన స్పష్టం చేశారు. గనులు క్లిష్టతరమైన ప్రాంతాల్లో ఉన్నప్పుడు ఫీల్డ్ విజిట్ (క్షేత్రస్థాయి పరిశీలన) నిబంధన విధించడం సర్వసాధారణమని, కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా ఇవే నిబంధనలను అనుసరిస్తాయని ఆయన గుర్తు చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా కథనాలు రాయడం తగదని హితవు పలికారు.గత జ్ఞాపకాలను ప్రస్తావిస్తూ.. తాను దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిని కావడం తో ఆయన మీద ఉన్న కోపంతోనే ఇప్పుడు తనపై ఇటువంటి అసత్య కథనాలు రాస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. పత్రికా స్వేచ్ఛను అడ్డుపెట్టుకుని ప్రజా ప్రతినిధుల వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చవద్దని ఆయన కోరారు. వ్యక్తుల వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లడం లేదా ఎవరి గురించి అయినా నీచమైన పనులు చేయించడం వంటి వీక్ క్యారెక్టర్ తనది కాదని అని ఆయన స్పష్టం చేశారు. మీడియా సంస్థల మధ్య ఉన్న అంతర్గత పోటీలోకి తనను లాగొద్దని, నిజానిజాలను ప్రజలే తేలుస్తారని భట్టి విక్రమార్క వెల్లడించారు.

# ఓట్ల కోసం అసోం భూమిని

## చొరబాటుదారులకు కాంగ్రెస్ అప్పగించింది



**అసోం :** కాంగ్రెస్ పాలనలో అసోం భూములు చొరబాటుదారుల చేతుల్లోకి వెళ్లాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపణలు చేశారు. ఓట్ల రాజకీయాల కోసమే అప్పట్లో అక్రమ వలసదా రులను ప్రోత్సహించారని విమర్శిం చారు. అసోంలోని కలియాబోర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో అసోంలో చొరబాట్లు పెరిగాయని, అడవులు, వన్యప్రాణుల మార్గాలు, సంప్రదాయ సంస్థలపై అక్రమ ఆక్రమణలు జరిగాయని చెప్పారు.బీజేపీ ప్రభుత్వం అసోం సంస్కృతి, గుర్తింపును కాపాడేందుకు చర్యలు తీసుకుంటోందని ప్రధాని పేర్కొన్నారు. అక్రమంగా భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అసోం గుర్తింపును రక్షించడమే తమ లక్ష్యమని, భూముల్ని కాపాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారుకాంగ్రెస్ నెగెటివ్ రాజకీయాలకు ప్రజలు ఇక మద్దతు ఇవ్వడం లేదని ప్రధాని స్పష్టం చేశారు. అభివృద్ధికి స్పష్టమైన అజెండా లేకపోవడంతో కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ ప్రజల తొలి ఎంపికగా మారిందని, మంచి పాలన, అభివృద్ధి కోసం ప్రజలు బీజేపీపై నమ్మకం పెట్టుకుంటున్నారని చెప్పారు.ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలను ఉదహరిస్తూ, బీజేపీపై ప్రజల విశ్వాసం మరింత బలపడిందని మోదీ పేర్కొన్నారు. బిహార్‌లో 20 ఏళ్ల తర్వాత కూడా రికార్డు ఓట్లు, సీట్లు బీజేపీకే వచ్చాయని గుర్తుచేశారు. మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లోనూ బీజేపీకి ప్రజలు రికార్డు మద్దతు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ జన్మస్థలమైన ముంబైలోనే ఆ పార్టీ నాలుగో, ఐదో స్థానాలకు పరిమితమైందని వ్యాఖ్యానించారు. కేరళలో తొలిసారిగా బీజేపీ మేయర్ ఎన్నికయ్యారని, రాజధాని తిరువనంతపురంలో బీజేపీ పాలనలో ఉందని చెప్పారు. దేశం అంతటా ప్రజలు అభివృద్ధి, పాలనతో పాటు వారసత్వానికి గౌరవం కోరుకుంటున్నారని అన్నారు.

## మంత్రులపై వార్తలు రాసేముందు

# నా వివరణ తీసుకోండి



ఖమ్మం జిల్లా: సింగరేణిలో బొగ్గు స్కామ్ అని విలేకరులు వార్తలు రాస్తున్నారని, క్యాబి నెట్ మంత్రులపై వార్తలు రాసేముందు ఒకసారి తన వివరణ కూడా తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వంపై కొంతమంది అసత్య ప్రచారం చేస్తూ, టెండర్ల గురించి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రత్యేక్షంగా, పరోక్షంగా కుంభకోణం జరిగిందని కొన్ని వార్తా పత్రికలు రాయడం పట్ల ఆక్షేపించారు. సింగరేణి బొగ్గు మాయ మైందని అంటున్నారని ధ్వజమెత్తారు. ప్రజా ప్రభుత్వంలో అవకతవకలకు ఎలాంటి అవకాశం లేదని స్పష్టం చేశారు. అనవసర ప్రచారం చేస్తూ మారీచుడు, శుక్రాచార్యుడు బలపడడానికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ఏదులాపూర్ మున్సిపాలిటీలో నిర్వహించిన బహిరంగసభలో పాల్గొని మాట్లాడారు.సింగరేణి కోల్ మైనింగ్ టెండర్‌ను అనుభవం ఉన్న కంపెనీకే కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి టెండర్ విషయంలో అణాపైసా అవినీతికి కూడా ఆస్కారం లేదని తేల్చి చెప్పారు. ప్రభుత్వాన్ని ఎలాగైనా బద్నాం చేయాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా ద్వారా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తప్పుడు ప్రచారాల ద్వారా బీఆర్ఎస్ నేతలు బలపడేలా చేయొద్దని మీడియా యాజమాన్యాలకు సూచించారు. మీడియా వారి మధ్య గొడవలుంటే తలుపులు మూసుకొని కొట్టుకోవాలని అన్నారు. మీరు కొట్టుకుంటే కొట్టుకోండి తప్ప మా మంత్రులను బద్నాం చేయొద్దని కోరారు. మీడియాకు వివరణ ఇచ్చేందుకు తాను ఎప్పుడైనా సిద్ధంగా ఉంటానని తెలిపారు. తమ మంత్రులపై వార్తలు వస్తే తన గౌరవానికి భంగం కలిగినట్లేనని చెప్పారు. మంత్రులందరూ సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు.

## నర్సింగ్ పోస్టుల మెరిట్ జాబితా విడుదల



**హైదరాబాద్:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖాళీల భర్తీ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ఇటీవలే 1,257 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ ప్రక్రి యను పూర్తిచేసిన మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు 2,322 నర్సింగ్ పోస్టుల భర్తీకి సంబ ంధించిన మెరిట్ లిస్టును శనివారం విడుదల చేసింది. రాత పరీక్షకు హాజరైన ప్రతీ అభ్యర్థి సాధించిన మార్కులు, ఇతర వివరాలను మెడికల్ బోర్డు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. మొత్తం 2,322 పోస్టులకు గాను 1-1-5 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసింది. ఈ జాబితాలో ఉన్నవారికి ఈ నెల 22 నుంచి ఫిబ్రవరి 7 వరకు సర్టిఫికెట్‌ల పరిశీలన నిర్వహిం చనున్నారు. అనంతరం ఎంపికై_నవారిజా బితాను విడుదల చేయనున్నారు.

## రాజధాని విషయంలో వైఎస్ జగన్ వ్యాఖ్యలపై

# చంద్రబాబు ఆగ్రహం



**అమరావతి :** సీఎం ఎక్కడుంటే అక్కడే రాజధాని ఉంటుందని వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఇంగితం లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. విజయవాడలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో మూడు రాజధానుల పేరిట కాలయాపన చేస్తూ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ఆరోపించారు. బెంగళూరు, ఇడుపులపాయలో ఉంటే అది రాజధాని అవుతుందా అంట్లూ ప్రశ్నించారు. క్రెడిట్ చోరీ పేరిట చేస్తున్న ఆరోపణలను సైతం తిప్పికొట్టారు. ల్యాండ్, శాండ్, వైన్ వైసీపీ క్రెడిట్, సైబరాబాద్, అమరావతి, కియా, భోగాపురం ఎయిర్‌పోర్టు కూటమి క్రెడిట్ అని అభివర్ణించారు.కొంతమంది రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తామంటే సహించబోమని హెచ్చరించారు. తాను కక్ష సాధించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని వెల్లడించారు. నాడు ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సగం వాటా కల్పించారని, చదువుకున్న వారికే ప్రాధాన్యత ఇచ్చేవారని తెలిపారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేశామని వివరించారు.త్వరలో ఏపీ అంతటా 700 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ అందరికి ఆదర్శనీయమని తెలిపారు.

## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కేబినెట్ ఆమోదం




**మేడారం :** మేడారంలో హరిత హోటల్‌లో సుమారు 2 గంటలపాటు సుదీర్ఘంగా మంత్రివర్గ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా పలు అంశాలపై కీలక అంశాలకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ, ములుగు జిల్లాలో సాగునీరు అందించేందుకు పొట్లపూర్ ఎత్తిపోతల పథకం, గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం సీఎం, మంత్రులు మేడారం ఆలయ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు.కాకతీయులపై కత్తిదూసిన ధీరవనితలు : కేబినెట్ సమావేశాన్ని ఇప్పటి వరకు హైదరాబాద్ దాటి ఎక్కడా ఏర్పాటు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తొలిసారి హైదరాబాద్‌ను దాటి మేడారంలో కేబినెట్ సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. అతిపెద్ద గిరిజన జాతర, మేడారం జాతర అని కొనియాడారు. జనాల కోసం కాకతీయులపై కత్తిదూసిన ధీరవనితలు సమ్మక్క, సారక్కలని పేర్కొన్నారు. తాను టీపీసీసీ చీఫ్?గా ఉన్నప్పుడు హాత్ సే హాత్ జోడో యాత్రను ఇక్కడి నుంచే ప్రారంభించినట్లు గుర్తుకుచేశారు. సమ్మక్క-సారక్కల ఆశీర్వాదంతోనే హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతమైందన్నారు.ఇద్దరు ఆడబిడ్డల నేతృత్వంలో సమ్మక్క-సారక్క జాతర ఏర్పాట్లు వైభవంగా జరుగుతున్నాయని, ఉత్తరాదిలో కుంభమేళా తరహాలో దక్షిణాదిలో సమ్మక్క-సారక్క జాతర జరుపుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మేడారం పనులు చేసినందుకు తన జన్మ ధన్యమైందని పేర్కొన్నారు. ఎవరేమనుకున్నా తకు సంబంధం లేదని మంచి పని చేసేటప్పుడు అంటూనే ఉంటారని అన్నారు.ఇద్దరు ఆడబిడ్డల నేతృత్వంలో సమ్మక్క-సారక్క జాతర ఏర్పాట్లు వైభవంగా జరుగుతున్నాయని, ఉత్తరాదిలో కుంభమేళా తరహాలో దక్షిణాదిలో సమ్మక్క-సారక్క జాతర జరుపుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## అభివృద్ధిని అడ్డుకుంటున్న బీఆర్ఎస్‌ను

# బొందపెట్టాలి



**ఖమ్మం జిల్లా, జనవరి18 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిసంచలన వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం పార్టీని తెలంగాణలో లేకుండా చేస్తానని కంకణం కట్టుకున్న కేసీఆర్‌ను తరిమికొట్టాలని హెచ్చరించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వకుండా బీఆర్ఎస్ హయాంలో పేదలను ఇబ్బంది పెట్టారని ధ్వజమెత్తారు. పేదలను ఇబ్బందులకు గురిచేసిన బీఆర్ఎస్ దిమ్మలు కూలగొట్టాలని పిలుపునిచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి.బీఆర్ఎస్‌ను బొందపెట్టాలి.ఖమ్మం జిల్లాలో ఆదివారం పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధిని అడ్డుకుంటున్న బీఆర్ఎస్‌ను బొందపెట్టాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మద్దులపల్లిలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.మోసం చేశారు.బీఆర్ఎస్ హయాంలో పేదవాడికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని నమ్మించి మోసం చేశారని సీఎం ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను స్ఫూర్తిగా తీసుకున్నామని.. కాంగ్రెస్ పాలనలోనూ సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. నేడు తమ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం అందజేస్తున్నామన్నారు.సంక్షేమ పథకాలను ఎన్టీఆర్ దగ్గర చేశారు.నేడు నందమూరి తారక రామారావు వర్ధంతిని స్మరించుకుంటూ.. అందరూ తెలుగు వాళ్లను 'మదరాసీ'లని అంటుంటే ఆత్మగౌరవంతో నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని కీర్తించారు సీఎం రేవంత్.

## అసాంఘిక చర్యలను ప్రోత్సహించేలా


# రేవంత్‌రెడ్డి తీరు



**హైదరాబాద్, జనవరి18:** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా అంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. సీఎం గానే కాదు.. హోం మంత్రిగా కూడా ఉన్నావన్న సోయి కూడా లేకుండా బీఆర్ఎస్ జెండా గద్దెలను ధ్వంసం చేయాలంటావా ? అని ధ్వజమెత్తారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన రాజ్యాంగబద్ధమైన బాధ్యతను మరిచి, అసాంఘిక చర్యలు, నేరాలను ప్రోత్సహించేలా మాట్లాడటానికి కనీసం సిగ్గనిపించడం లేదా..? అని విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం (ఎక్స్) వేదికగా ట్వీట్ పెట్టారు.సీఎం మైండ్ బ్లాక్.లా అండ్ ఆర్డర్ నిర్వాహణలో పదేళ్ల పాటు దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణలో నేడు అరాచక పర్వానికి ద్వారాలు తెరిచే వారు రాజ్యమేలడం తెలంగాణకు పట్టిన దరిద్రమని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ ప్రజల గుండెలనిండా గులాబీ జెండాపై చెక్కుచెదరని అభిమానాన్ని చూసి.. ముఖ్యమంత్రి మైండ్ బ్లాక్ అయినట్లు స్పష్టమవుతోందని పేర్కొన్నారు. రెండేళ్లలోనే అట్టర్ ఫ్లాప్ పాలనతో పీకల్లోతు ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న సీఎం రేవంత్‌రెడ్డికి పూర్తిగా మతిభ్రమించిందని.. ఈ రోజు ఖమ్మం సభ సాక్షిగా తేలిపోయిందని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెడితేనే ఆగమేఘాల మీద కేసులు పెట్టి, అరెస్టులు చేసే పోలీసు శాఖ, రాష్ట్ర డీజీపీ.. ఈ రోజు ముఖ్యమంత్రి చేసిన తీవ్రమైన వ్యాఖ్యలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు

# రాయల్కోరిలో ఘనంగా జంగుబాయి పూజకు

**--రాయల్ కోరి గిరిజాయి యువత**




**ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్,జనవరి, 18(డిడి9వార్త న్యూస్):-** ఆదిలాబాద్ జిల్లాబజార్హత్నూర్ మండలంలోని డెడ్రా-- గిరిజాయి అటవీ ప్రాంతంలో జంగుబాయిదేవస్థానం(రాయల్ కోరిజంగుబాయి )వద్ద పుష్యమాసం అమావాస్య సందర్భంగా ఆదివారం రోజుఉదయం7:30 గంటలకు ఘనంగా పూజ కార్య క్రమమును రాయల్ కోరి గిరిజాయి యూత్ సభ్యులు జరిపారు. జై జంగు జై లింగు జై పెర్సపెన్ అని గిరిజనులు ఈ పెద్దమ్మ తల్లిగా పిలిచి కొలిచే జంగుబాయి అమ్మ వారికి దీక్షలు 40 రోజులు నిష్టతో చేపట్టి ఈరోజుదీక్షను విడిచారు. గిరిజాయి పంచాయతీ పరిధిలోని గిరిజాయి,జాఫర్వాడి(ఇంద్రనగర్ ), ఛుర్కుండం (బి), బద్దునాయక్ తండా, డెడ్రా, గోసాయి ఉమరడ,కొత్త కొలంగూడ, తదితర గ్రామాలకు చెందిన గిరిజనులు సంప్రదాయ గిరిజన నృత్యం చేస్తూ పుష్యమాసం సమాప్తి పూజలు (మౌనిఅమావాస్య )చేశారు. ఈసందర్భంగా వచ్చిన భక్తులకు జంగుబాయి అన్న ప్రసాదంపంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ఆయాగ్రామాలపటేల్లు,సార్మేడి,మహాజన్లు, మహిళలు,పిల్లలుపాల్గొన్నారు.

# గొల్లపూర్ చెరువులో 300లపై బార్-హెడేడ్ గీస్ పక్షుల గుర్తింపు.






**బజార్ హత్నూర్, జనవరి 18(డిడి9వార్త న్యూస్):-** ఆదిలాబాద్ జిల్లా సొనాల మండలంలోని గొల్లాపర్ చెరువులో సుమారు 300కి పైగా బార్-హెడెడ్ గీసులు పక్షులువలస వచ్చినట్లుగా గుర్తించ బడినది. ఈ పక్షుల గణనను అటవీ శాఖ ,డబ్ల్యూడబ్ల్యుఎఫ్--ఇండియా(సంయుక్తంగా నిర్వహించాయి. శీతాకాల వలస పక్షులుగా ప్రసిద్ధి చెందిన ఈ గీసులు ప్రతి సంవత్సరం మధ్య ఆసియా, టిబెట్టు ప్రాశీతాలనుంచి వేలకిలోమీటర్లు ప్రయాణించి భారతదేశంలోని తడిచెరువులు, హెడెడ్గీసులప్రధానవిశేషంఏమిటంటే,హిమాలయ పర్వతాలను దాటి అత్యంత ఎత్తులో ఎగరగల అసాధారణ సామర్థ్యం కలిగి ఉండటం ఈపక్షుల విశేషం.తక్కువ ఆక్సిజన్ ఉన్న పరిస్థితుల్లోనూ జీవించగల శక్తిఈపక్షులకుఉంది. తడిచెరువుల పర్యావరణఆరోగ్యానికి సూచికగా ఈ పక్షులను పరిగణిస్తారు. గొల్లాపూర్ చెరువులో వీటి ఉనికి అక్కడి నీటి నాణ్యత, ఆహార లభ్యత, జీవ వైవిధ్యం సమృద్ధిగా ఉన్నట్లు తెలియజేస్తోంది.ఈ చెరువు వంటి జలవనరులను వలస పక్షులకు సురక్షిత ఆశ్రయంగా నిలిపేందుకు అక్రమ వేట, కాలుష్యం, శబ్ద కాలుష్యాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని అటవీ అధికారులు సూచిస్తున్నారు. స్థానికప్రజలు,రైతులు,యువత పక్షి సంరక్షణలోభాగస్వాములుకావాలనిపిలుపునిచ్చారు.గొల్లాపూర్ చెరువుకు వలస పక్షుల రాక బోథ్ రేంజ్కుగర్వకారణం గా నిలుస్తుండగా, భవిష్యత్తులో పక్షి పర్యాటకం అభివృద్ధి చెందేం దుకుఅవకాశాలుఉన్నాయనిపర్యావరణవేత్తలు అభిప్రాయపడ్డారు.

# మహిళా శక్తికి దర్పణం: ఐకేపీ డైరీ ఆవిష్కరణలో షబ్బీర్ అలీ









**కామారెడ్డి, జనవరి 18(డిడి9 వార్త):** మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడే సమాజం నిజమైన ప్రగతిని సాధిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) ద్వారా మహిళలు సాధిస్తున్న అభివృద్ధి ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలోని కళాభారతిలో నిర్వహించిన ఐకేపీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,గతంలో మహిళలు గడప దాటడానికే సంకోచిం చేవారని, కానీ ఇందిరమ్మ స్ఫూర్తితో ప్రారంభమైన ఐకేపీ ద్వారా నేడు మహిళలు స్వయం ఉపాధి సాధిస్తూ లక్షల రూపాయల టర్నోవర్‌తో ఆర్థికంగాఎ దుగుతున్నారని గుర్తు చేశారు.మీరు కేవలం గృహిణులు మాత్రమే కాదని, కుటుంబానికి వెన్నెముకగా నిలుస్తున్న ఆర్థిక యోధులని మహిళలను ప్రశంసించారు. మహిళల శ్రమ, పట్టుదల వల్లే కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని, గతంలో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన వెల్లడించారు.పావలా వడ్డీ రుణాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, ఆర్థిక సహాయం వంటి అంశాల్లో మహిళలకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామగ్రామాన తిరుగుతూ మహిళలను సంఘటితం చేస్తున్న ఐకేపీ సిబ్బంది కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఆవిష్కరించిన డైరీ, క్యాలెండర్ కేవలం తేదీల కోసం మాత్రమే కాకుండా, ఈ ఏడాది ఐకేపీ సాధించబోయే విజయాలకు ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు.కామారెడ్డి తన సొంత గడ్డ అని, ఇక్కడి ప్రజల కోసం, ముఖ్యంగా మహిళల సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుంటానని షబ్బీర్ అలీ ఉద్వేగంగా తెలిపారు.ఐకేపీ కార్యాలయాల భవన నిర్మాణాలు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# బోధన్ సంతలో అరైవ్ - అలైవ్ అవగాహన సదస్సు



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :** ప్రయాణాల్లో ప్రతి ఒక్కరూ రహదారి నియమ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని బోధన్ పోలీసులు పిలుపునిచ్చారు. అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం బోధన్ పట్టణంలోని వీక్లీ మార్కెట్ ప్రాంగణంలో వాహనదారులు, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై భాస్కర చారి మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. రహదారి క్రమశిక్షణ పాటించడం ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన ప్రాణసంకటంగా మారుతుందని హెచ్చరించారు. ప్రమాద రహిత సమాజం కోసం పోలీసులు చేపడుతున్న ఈ అవగాహన కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇంటి వద్దకే మేడారం ప్రసాదం



**నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లలేని భక్తుల కోసం టీజీఎస్ఆర్టీసీ విశేష సేవలను అందుబాటులోకి తెచ్చింది. కేవలం రూ. 299 చెల్లిస్తే చాలు.. అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తుల ఇంటి వద్దకే చేరవేస్తామని నిజామాబాద్ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న తెలిపారు. జిల్లా కేంద్రంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం ద్వారా ఈ ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రసాదం కావాల్సిన వారు సమీపంలోని ఆర్టీసీ కార్గో కేంద్రాల్లో గానీ లేదా సంస్థ అధికారిక వెబ్‌సైట్ ఝఝఝ.స్త్రంతీఎశ్రీశీస్త్రఱర౮ఎం.ఎశీ.ఱఅ ద్వారా గానీ బుక్ చేసుకోవచ్చని సూచించారు. దూర ప్రాంతాల్లో ఉండి జాతరకు వెళ్లలేని భక్తులకు ఇదొక చక్కని అవకాశమని, ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# నేటి నుంచే సర్పంచులకు శిక్షణ

**- ఐదు విడతల్లో 545 మందికి అవగాహన**

**నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :** జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాలనాంశాలపై పట్టు సాధించేలా ప్రభుత్వం ప్రత్యేక శిక్షణకు శ్రీకారం చుట్టింది. కలెక్టరేట్ సమీపంలోని న్యాక్ భవన్ వేదికగా సోమవారం నుంచి ఈ అవగాహన తరగతులు ప్రారంభం కానున్నాయి. జిల్లావ్యాప్తంగా ఎన్నికైన 545 మంది సర్పంచులకు ఐదు విడతల్లో ఫిబ్రవరి 28 వరకు శిక్షణ ఇవ్వనున్నారు. పంచాయతీరాజ్ చట్టం-2018పై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యం. గ్రామ పరిపాలన, సర్పంచుల బాధ్యతలు, నిధుల సమీకరణ, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన వంటి కీలక అంశాలపై నిపుణులు దిశానిర్దేశం చేయనున్నారు. మొదటి విడత శిక్షణ ఈ నెల 19 నుంచి 23 వరకు నిర్వహించనున్నారు. ఇలా మొత్తం ఐదు విడతల్లో కొనసాగే ఈ ప్రక్రియ ఫిబ్రవరి 28న ముగియనుంది. నూతన ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పారదర్శక పాలన అందించేందుకు, అభివృద్ధి పనులను సమర్థంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ఎంపికైన సర్పంచులందరూ తమకు కేటాయించిన విడతల్లో తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా యంత్రాంగం ఆదేశించింది.

# కామారెడ్డి అభివృద్ధికి నా తుదిశ్వాస వరకు పాటుపడతా: షబ్బీర్ అలీ

**- ఎమ్మెల్యే ధ్యాస ప్రోటోకాల్‌పైనేౌ నా ధ్యాస అభివృద్ధిపైనే!**







**కామారెడ్డి, జనవరి 18(డిడి9 వార్త):** కామారెడ్డి ప్రజల అభివృద్ధే తన జీవిత లక్ష్యమని, తుదిశ్వాస వరకు ఈ గడ్డ కోసం పాటుపడతానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు స్పష్టం చేశారు.ఆదివారం కామారెడ్డి పట్టణంలోని 15వ వార్డులో రూ. 1.35 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.గోదావరి జలాలు తెచ్చింది నేనే నిర్వీర్యం చేసింది బీఆర్ఎస్కామారెడ్డి ప్రజల తాగునీటి అవసరాల కోసం గతంలోనే 120 కిలోమీటర్ల దూరం నుంచి గోదావరి జలాలను పట్టణానికి తీసుకువచ్చానని షబ్బీర్ అలీ గుర్తు చేశారు.అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ నీట వ్యవస్థను నిర్వీర్యం చేసి మళ్లీ పట్టణాన్ని నీటి కష్టాల్లోకి నెట్టిందని తీవ్రంగా విమర్శించారు.అమృత్ పథకం కింద రూ. 200 కోట్లుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, అమృత్ పథకం కింద రూ. 200 కోట్ల నిధులను మంజూరు చేయించామని, దీని ద్వారా రాబోయే 25 ఏళ్ల వరకు కామారెడ్డి పట్టణానికి తాగునీటి సమస్యే ఉండదని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు.తాను ఎప్పుడూ పేరు కోసం పనిచేయలేదని, ప్రజల కష్టాలు తీర్చడమే తన ధ్యేయమని పేర్కొన్నారు.ప్రోటోకాల్ రాజకీయాలపై తీవ్ర విమర్శలుస్థానిక ఎమ్మెల్యే రమణారెడ్డిపై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గడిచిన రెండేళ్లుగా ఎమ్మెల్యే సహకారం కోసం ఎదురుచూస్తున్నానని, కానీ ఆయనకు అభివృద్ధి కంటే ప్రోటోకాల్‌పైనే ఎక్కువ ఆసక్తి ఉందని మండిపడ్డారు.అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో 14 గ్రామాలపై విజిలెన్స్ విచారణకు ఫిర్యాదు చేయడం ఆయన వైఖరికి నిదర్శనమని విమర్శిం చారు. అధికారులు శంకుస్థాపనలకు సమయం అడిగితే మహారాష్ట్ర, ఢిల్లీ లో ఉన్నానని చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.కొడంగల్‌తో సమానంగా నిధులుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, ఆయన నియోజకవర్గం కొడంగల్‌కు ఇచ్చే నిధుల్లో కనీసం సగం అయినా కామారెడ్డికి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.దీనికి సీఎం సానుకూలంగా స్పందించి కొడంగల్‌తో సమానంగా కామారెడ్డికీ నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని షబ్బీర్ అలీ వెల్లడించారు.ప్రస్తుత అభివృద్ధి పనులు ఇందిరా గాంధీ స్టేడియం: రూ. 9 కోట్లతో ఆధునీకరణ వార్డుల అభివృద్ధి పట్టణంలోని ప్రతి వార్డుకు రూ. 50 లక్షల చొప్పున మొత్తం రూ. 26 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల నిర్మాణం 15వ వార్డు: రూ. 1.35 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పనులకు ఈరోజు శంకుస్థాపనఅభివృద్ధి చేసేవారికే పట్టం కట్టండికామారెడ్డి ప్రజలు గతంలో మాజీ సీఎం కేసీఆర్‌ను ఓడించారని, ప్రస్తుత సీఎంను మూడో స్థానంలో నిలిపారని గుర్తు చేశారు.కానీ రాజకీయ పరిణామాలు ఎలా ఉన్నా అభివృద్ధి మాత్రం ఆగదని స్పష్టం చేశారు.“శిలాఫలకాలు వేయనివ్వకపోయినా, అడ్డంకులు సృష్టించినా కామారెడ్డిని అభివృద్ధి చేసి తీరుతా” అని షబ్బీర్ అలీ ధీమా వ్యక్తం చేశారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసే వారికే ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.నిజామాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ పదవిలో ఉన్నప్పటికీ, తన సొంత గడ్డ అయిన కామారెడ్డి అభివృద్ధి కోసం నిరంతరం తాపత్రయపడతానని ఆయన పునరుద్ఘాటించారు.

# విద్యా వ్యవస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం: షబ్బీర్ అలీ









**కామారెడ్డి, జనవరి 18(డిడి9 వార్త):**
విద్యా వ్యవస్థను మరింత పటిష్టపరచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే విద్యా రంగానికి బలమైన పునాదులు పడ్డాయని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తోందని ఆయన తెలిపారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలోని డైరీ టెక్నాలజీ కాలేజీలో రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు షబ్బీర్ అలీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో కేవలం రెండు డైరీ టెక్నాలజీ కళాశాలలు మంజూరయ్యాయని తెలిపారు. అందులో ఒకటి కామారెడ్డిలో, మరొకటి తిరుపతిలో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖతో పాటు పాల ఉత్పత్తి రంగానికి అవసరమైన నిపుణులను తయారు చేయడంలో ఈ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. కామారెడ్డి డైరీ టెక్నాలజీ కాలేజీ అభివృద్ధిపై గత ప్రభుత్వం ఎలాంటి శ్రద్ధ చూపలేదని షబ్బీర్ అలీ విమర్శించారు. మౌలిక వసతుల కల్పనలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందన్నారు. డైరీ టెక్నాలజీ కాలేజీలో పీజీ (పోస్ట్ గ్రాడ్యుయేషన్) కోర్సును ప్రారంభించేందు కు ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతామని, రాబోయే విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభమ య్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కళాశాల ఆవరణలో రూ. 35 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేసి కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కట్టుబడి ఉందని, కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాలను రాష్ట్రంలోనే ఆదర్శవ ంతమైన విద్యా సంస్థగా తీర్చిదిద్దుతామని షబ్బీర్ అలీ అన్నారు.

# నిరుద్యోగ మహిళలకు ఉచిత నర్సింగ్ శిక్షణ

**నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :**
నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించి, ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ నర్సింగ్ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణకు దరఖాస్తులు కోరుతోంది. సంగారెడ్డి జిల్లా బీహెచ్ఈఎల్/రామచంద్రాపురం కేంద్రంగా ఈ శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. ఎంపికైన అభ్యర్థులకు మూడు నెలల పాటు నర్సింగ్ అసిస్టెంట్ కోర్సులో శిక్షణ ఇవ్వడంతో పాటు శిక్షణా కాలంలో ఉచితంగా హాస్టల్, భోజన సౌకర్యాలు కల్పించనున్నారు. కోర్సు పూర్తయిన తర్వాత ఎన్ఎస్డీసీ సర్టిఫికేట్ అందజేయడమే కాకుండా, వివిధ హెల్త్ సెక్టార్లలో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ చదివి 19 నుంచి 30 ఏళ్ల లోపు వయస్సు ఉన్న మహిళలు ఈ శిక్షణకు అర్హులు. ఆసక్తి గల వారు మరిన్ని వివరాల కోసం 6302471012, 9490834635, 8978999043 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు. నిరుద్యోగ మహిళలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి : సాలూరలో నివాళులర్పించిన అభిమానులు

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :**





తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు సాలూర మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా జరిగాయి. బస్టాండ్ కూడలి వద్ద ఎన్టీర్ చిత్ర పటానికి అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఎన్టీఆర్ జోహారు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. రాజకీయాల్లో అనేక విప్లవాత్మక మార్పులకు ఆయన శ్రీకారం చుట్టారని, పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు సంగు, సోక్కం రవి, బుయ్యన్ సురేష్, కేజీ గంగారాం, ఇల్తెపు శంకర్, ఇల్తెపు సాయన్న, బుడ్డే లక్ష్మణ్, కల్లూరి భాస్కర్, ఇల్తెపు గంగారాం, ముట్టెన్ ప్రకాష్ జాఫర్, మంచల్వార్ రవి, రత్నేల్లి లింగయ్య, బొక్రే శేఖర్, భాస్కర్ పాల్గొన్నారు.

# డీజీపీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు
















**కామారెడ్డి, జనవరి 18(డిడి9 వార్త):**
డీజీపీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసు శాఖ పలు ముందస్తు చర్యలు చేపడుతోందని ఆయన అన్నారు. ఈ క్రమంలో యెల్లారెడ్డి--కామారెడ్డి ప్రధాన రహదారిపై ఉన్న హాజీపూర్ సమీప ప్రమాద బ్లాక్ స్పాట్ను గుర్తించి, అక్కడ ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను పరిశీలించారు. రహదారిపై వాహనదారులకు దృశ్యమానతకు ఆటంకంగా మారిన పొదలు, చెట్ల కొమ్మలను జేసీబీ సహాయంతో తొలగించారు. దీంతో రహదారి స్పష్టంగా కనిపించడంతో పాటు వాహనాల రాకపోకలకు మరింత భద్రత ఏర్పడింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసు శాఖతో పాటు ప్రతి పౌరుడి బాధ్యత కూడా ఎంతో కీలకం అని అన్నారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటించడం, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి నియమాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు భద్రతకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అలాగే, బ్లాక్ స్పాట్లను గుర్తించి శాశ్వత పరిష్కారాలు చేపట్టేందుకు రవాణా శాఖతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారి భద్రతపై నిరంతర అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని, ప్రమాద రహిత జిల్లా సాధనే లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు.

# రక్తదానంతోనే అసలైన సేవ



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :**
ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడడం కన్నా మించిన సేవ లేదని నాణిజ్జామ్ దక్షిణ పీఠం సేవ సమితి సభ్యులు అన్నారు. జగద్గురు శ్రీమద్ రామానందాచార్య నరేంద్ర స్వామి మహారాజ్ ఆదేశానుసారం 'జీవనదాన మహాకుంభ్' పేరుతో ఆదివారం సాలూర మండలం హున్సా గ్రామంలో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శిబిరంలో స్థానిక యువత, స్వచ్ఛంద సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సుమారు 120 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. హున్సా గ్రామ సర్పంచ్ మర్కల్ శివకుమార్ స్వయంగా రక్తదానం చేసి శిబిరాన్ని ఉత్సాహపరిచారు. రక్తదానం చేయడం ద్వారా తలసేమియా, క్యాన్సర్ మరియు అత్యవసర ఆపరేషన్లలో ఉన్న రోగులకు ప్రాణదానం చేసిన వారవుతారని వక్తలు పేర్కొన్నారు. మీరు జీవించండి - ఇతరులను జీవింపజేయండి అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామస్తుల్లో సామాజిక చైతన్యాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, రామ్ గంగానగర్ సర్పంచ్ సాయినాథ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మురిగె శంకర్, నాని, నిరీక్ష పాన్ కార్ రాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుస్మిత బుచ్చల్వార్, మందర్న రాజు పటేల్, జైరామ్పటేల్ పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి స్వర్గీయ ఏలేటి మహిపాల్ రెడ్డి వర్ధంతి

**నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :**
మాజీ అటవీ శాఖ మంత్రి స్వర్గీయ ఏలేటి మహిపాల్ రెడ్డి 36వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఆర్మూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తాలో ఉన్న మహిపాల్ రెడ్డి విగ్రహానికి ఆయన సతీమణి, మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ, కుమారుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తన స్వగ్రామమైన చౌట్ పల్లిలోని ఆయన సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మహిపాల్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని స్మరించుకున్నారు. 1976లో యువజన కాంగ్రెస్ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆయన, కోనాపూర్ సర్పంచ్గా, భీమ్గల్ సమితి అధ్యక్షునిగా పనిచేశారు. ఎన్టీఆర్ పిలుపుతో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన, 1985లో ఆర్మూర్ శాసనసభ్యునిగా విజయం సాధించి రాష్ట్ర అటవీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. మంత్రిగా ఉన్న కాలంలో ఎంతోమంది పేదలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. 1992లో ఆయన అకాల మరణం చెందే వరకు ప్రజల కోసమే తపించారని గుర్తు చేసుకున్నారు. మహిపాల్ రెడ్డి ఆశయ సాధనలో భాగంగా ఆయన సతీమణి అన్నపూర్ణమ్మ ఎమ్మెల్యేగా సేవలందించగా, కుమారుడు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి వైద్యునిగా, రాజకీయ నాయకునిగా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నోముల నర్సారెడ్డి, జనరల్ సెక్రెటరీ నిమ్మల శ్రీనివాస్, కమ్మర్పల్లి మండల అధ్యక్షుడు బద్దం రమేష్, మాజీ కౌన్సిలర్ జీవీ నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు మల్కన్నగారి మోహన్, ఏలాల వెంకట్ రెడ్డి, సతీష్ రెడ్డి, నిరంజన్, సంతోష్ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# బీజేపీ షాక్..ఎంజీ తండా ప్రజాప్రతినిధుల చేరిక




**నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :**
భీంగల్ మండలంలోని ఎంజీ తండాకు చెందిన బీజేపీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి సమక్షంలో తండా సర్పంచ్ దేగావత్ అమీనా, ఉప సర్పంచ్ గణేష్ సహా ఏడుగురు వార్డు సభ్యులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి సునీల్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తాము కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు వారు తెలిపారు. ఈ చేరికలతో నియోజకవర్గంలో కాంగ్రెస్ బలం పెరిగిందని పార్టీ శ్రేణులు వెల్లడించాయి.

# త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :** పుష్య అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రెంజల్ మండలం కందకుర్తి త్రివేణి సంగమం వద్ద భక్తుల కోలాహలం నెలకొంది. పవిత్ర నదిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో పుష్కర ఘాట్లన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. నదిలో స్నానాలు ఆచరించిన అనంతరం భక్తులు తమ పితృదేవతలను స్మరించుకుంటూ నదిలో దీపాలు వదిలి, ప్రత్యేక తర్పణాలు సమర్పించారు. అనంతరం తీరంలోని శివాలయంలో స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

# ఈ నెల 25న బీపీఈడీ ప్రాక్టికల్ పరీక్షలు

**నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :** తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని బీపీఈడీ మొదటి, మూడవ సెమిస్టర్ విద్యార్థుల ప్రాక్టికల్ పరీక్షల షెడ్యూల్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య సంపత్ కుమార్ విడుదల చేశారు. ఈ నెల 25వ తేదీన ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ట్రాక్ ఫీల్డ్, జిమ్నాస్టిక్స్, ఫుట్ బాల్, టెన్నిస్, త్రో బాల్, కరాటే, బాస్కెట్ బాల్, బాడ్మింటన్, ఖోఖో, రెస్లింగ్, బాక్సింగ్‌తో టీచింగ్ ప్రాక్టీస్, మాస్ డిమానిస్ట్రేషన్ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# నేడు బోధన్‌లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :** రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బోధన్ పట్టణంలో రాజకీయ వేడి మొదలైంది. ఎన్నికల సమరానికి పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడమే లక్ష్యంగా భారత్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని అప్నా ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు భారీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ నేతృత్వంలో సాగే ఈ భేటీకి బోధన్ పట్టణంలోని 38 వార్డులకు సంబంధించిన ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. మున్సిపల్ ఎన్నికల వ్యూహరచన, వార్డుల వారీగా పార్టీ బలోపేతంపై చర్చించేందుకు నిర్వహించనున్న ఈ సమావేశానికి రాష్ట్రస్థాయి ముఖ్య నేతలు విచ్చేస్తున్నారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్ రెడ్డి పాల్గొని పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారు. వీరితో పాటు మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా, ఎమ్మెల్సీ వీజీ గౌడ్ హాజరై ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణను వివరించనున్నారు. పట్టణ అభివృద్ధిలో బీఆర్ఎస్ పోషించిన పాత్రను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ సమావేశం సాగనుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాండ్ల రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

# అమర జవాను ప్రమోద్ కుమార్ స్మారక ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం

**- యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలి**
**- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య**






**నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :** దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పేర్కొన్నారు. విధి నిర్వహణలో వీరమరణం పొందిన కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ జ్ఞాపకార్థం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్మారక ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ మైదానంలో నిర్వహించిన ఈ వేడుకలో ముందుగా ప్రమోద్ కుమార్ చిత్రపటానికి పూలమ లలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ ప్రాణత్యాగం చేసిన ప్రమోద్ కుమార్ సేవలు పోలీస్ విభాగానికి, సమాజానికి ఆ ద ర్శ ప్రా య ం వ ం ని కొనియాడారు. ఆయన స్మృతికి అంకితంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు యువతలో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని ఆకాంక్షించారు. రెండు రోజులు జరిగే ఈ టోర్నమెంట్‌లో పురుషుల విభాగంలో 6, మహిళల విభాగంలో 6 జట్లు తలపడుతున్నాయని తెలిపారు. జిల్లాలో యువత మత్తు పదార్థాలు, ఇతర చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని సీపీ తెలిపారు. సే నో టు డ్రగ్స్ – సే ఎస్ టు స్పోర్ట్స్ అనే నినాదంతో మారుమూల గ్రామాల యువతను సైతం క్రీడల వైపు మళ్లిస్తున్నట్లు వివరించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, ప్రతి క్రీడాకారుడు టీమ్ వర్క్‌తో రాణించాలని పిలుపునిచ్చారు. గత వారం ప్రారంభించిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ.. గత ఏడాది కోవిడ్ మరణాల కంటే రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారి సంఖ్యే అధికంగా ఉండటం ఆందోళనకరమని సీపీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, కుటుంబ శ్రేయస్సు దృష్ట్యా రోడ్డు భద్రతను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులతో పాటు అదనపు సీపీ (అడ్మిన్) బస్వా రెడ్డి, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మీర్ ఫారూఖ్ అలీ, స్పోర్ట్స్ ఆఫీసర్ పవన్ కుమార్, రంజీ ప్లేయర్ అంకిత్ రెడ్డి, అసోసియేషన్ సెక్రెటరీ జావీద్, జాయింట్ సెక్రెటరీ మసూద్, కోచ్ నాగరాజు, సీఐ శ్రీనివాస్ రాజ్ మరియు ఇతర పోలీస్ అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఏకచక్రేశ్వరాలయంలో కన్నులపండువగా ఆవిర్భావ వేడుకలు

**- శైవ సంప్రదాయంలో విశేష పూజలు**
**- భారీగా తరలివచ్చిన భక్తులు.. అన్నదాన కార్యక్రమం**





**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలోని చారిత్రక ప్రసిద్ధ ఏకచక్రేశ్వర శివాలయం ఆవిర్భావ వేడుకలు ఆదివారం శైవ సంప్రదాయానుసారంగా అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయం నిర్మించి 67 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేవదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని పచ్చని తోరణాలు, సువాసనలు వెదజల్లే పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. ఉదయం నుంచే స్వామివారికి లఘున్యాస పూర్వక రుద్రాభిషేకం, బిల్వార్చన, నవగ్రహారాధన కార్యక్రమాలను వేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ రకాల పూలతో స్వామివారిని దివ్యంగా అలంకరించారు. అనంతరం ఉత్సవ విగ్రహ మండపారాధన, రుద్ర హెూమం, పూర్ణాహుతి తదితర క్రతువులను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. మంగళ నీరాజనాల సమయంలో భక్తుల హరహర మహాదేవ శంభో శంకర స్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ మహరాజ్, వేద ప్రముఖ సంతోష్ మహరాజ్, అర్చకులు మహేష్ పాఠక్, శివ కుమార్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో.. ఆలయ ఈఓ నాయకం రాములు, లక్ష్మణ్ రావు పటేల్, మోత్కూరి సాయిలు దంపతులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఆలయ మాజీ చైర్మన్ బీర్కూర్ శంకర్, పట్టణ ప్రముఖులు, ఆలయ సిబ్బంది, శివదీక్ష స్వాములు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వేడుకల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అట్టహాసంగా ఎమ్మెల్యే కశిరెడ్డి జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి, జనవరి 18 :** కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయ ణరెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో ఆదివా రం అట్టహాసంగా జరుపుకు న్నారు. కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు, ఎ మ్మెల్యే అభిమానులు, అను చరులు పెద్దఎత్తున పూల మాలలు, శాలువాలతో ఎ మ్మెల్యేను సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినభారీ కేకులను ఎమ్మె ల్యే కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కల్వకుర్తి ప ట్టణంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కు మార్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ చౌరస్తా లో ఎమ్మెల్యేకు స్వాగతం పలికి పెద్దఎత్తున బా ణసంచా పేల్చి సత్కరించారు. అంతకు ముం దు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. మహబూబ్‌నగర్ చౌరస్తా నుంచి క్యాంపు కార్యాలయం వరకు భారీగా ర్యాలీగా వెళ్లారు. క్యాంపు కార్యాలయంలో భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువు రు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఆయా గ్రామాల్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్, మాజీసర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మనీలా సంజుకుమార్ యాదవ్, జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, వె ల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, కాం గ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమా కాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎజాస్, గోరటి శ్రీ నివాసులు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో వసతులు మెరుగుపరచాలి

**- బోధన్, రుద్రూర్ లైబ్రరీలను సందర్శించిన చైర్మన్ రాజిరెడ్డి**



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజిరెడ్డి ఆదివారం బోధన్, రుద్రూర్ శాఖా గ్రంథాలయాలను ఆకస్మికంగా సందర్శిం చారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల నిర్వహణ తీరును, పాఠకులకు అందుతున్న సేవలను ఆయన క్షుణ్ణంగా పరిశీలిం చారు. బోధన్ గ్రంథాలయ సందర్శనలో రాజిరెడ్డి మాట్లాడుతూ.. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. లైబ్రరీ ఆవరణలో మొక్కలు నాటి, చదువుకునేందుకు వచ్చే వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. పుస్తకాల అమరిక, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం రుద్రూర్ ప్రభుత్వ గ్రంథాలయాన్ని సందర్శించిన ఆయనకు స్థానిక సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ పలు సమస్యలను వివరించారు. నిరుద్యోగ యువత, విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవడానికి ప్రస్తుత భవనంపై ఉన్న గదిని వినియోగించుకునేలా తగిన వసతులు కల్పించాలని వారు కోరారు. దీనిపై రాజిరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గజ వాహనంపై అభయుడి ఊరేగింపు



**ఊర్కొండ, జనవరి 18:** నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేటలో వెలసిన అభయాంజనే యుడు ఆదివారం గజవాహనంపై ఊరేగా రు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భం గా భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరా లు హనుమాన్ నామస్మరణతో మారుమో గాయి. ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వా మి వారికి ప్రత్యేక పూజలు, వ్రతాలు చేశా రు. అభయాంజనేయస్వామి వారి బ్రహ్మో త్సవాలను పురస్కరించుకొని రెండో రోజు స్వామి వారికి ఉదయం అర్చకులు పంచ సూక్తములతో పూజలు, సహస్రనామార్చన, గణపతి నవగ్రహ అష్టదిక్పాలక లక్ష్మీ అవ నం (హెూమం) నిర్వహించారు. రాత్రి గజ వాహన సేవ, భక్తుల భజనలు ప్రదోశపూ జలు జరిగాయి. ఉత్సవాల్లో భక్తులకు ఎ లాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యని ర్వహ ణాధికారి స త్యచంద్రారెడ్డి ముం దస్తు జాగ్రత్తలు తీ సుకున్నారు. ఎస్ఐ కృష్ణదేవ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బం దోబస్తు ఏర్పాటు చే శారు. రూ. లక్ష చెక్కును అందజేతఆలయ మాజీ చైర్మన్ బెక్కరి రాజశే ఖర్‌రెడ్డి, ఆలయ మాజీ చైర్‌పర్సన్, ఇప్పప హాడ్ సర్పంచ్ బెక్కరి సునీతారెడ్డి బ్రహ్మో త్సవాలను పురస్కరించుకొని ఆదివారం అభయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణపతి నవగ్రహ అష్టదిక్పాలక లక్ష్మీ అవనంలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా రూ.లక్ష చెక్కును ఆలయ అభివృద్ధికి జూనియర్ అసిస్టెంట్ మారుతిరావుకు అం దజేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ రషీద్, నాయకులు సత్యనారాయణరెడ్డి ఆలయ సిబ్బంది మారుతిరావు, వరలక్ష్మి, అర్చకులు దత్తాత్రేయశర్మ, మహేష్‌శర్మ, ప్రవీణ్‌శర్మ, శ్రీనివాస్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సర్కార్‌కు చరమగీతం పాడాలి : వామపక్ష సంఘాల పిలుపు



**బోధన్, నిజమాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన జీపు జాతా నిజమబాద్ జిల్లాలో ఉత్సాహంగా సాగింది. ఆదివారం బోధన్ డివిజన్ నవీపేట్ నుండి ప్రారంభమైన జాతా.. రెంజల్, ఎడపల్లి, బోధన్, పోతంగల్, కోటగిరి, రుద్రూర్, వర్ని, చందూరు, మోస్రా మీదుగా సాగి నిజామాబాద్ నగరంలో భారీ బహిరంగ సభతో ముగిసింది. బోధన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జమ్మిచెట్టి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. గత 11 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నీరుగార్చి లేబర్ కోడ్స్ తెచ్చిందని, విద్యుత్ సవరణ బిల్లులతో సామాన్యుల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. దేశ సంపదను అంబానీ, అదానీలకు ధారాదత్తం చేస్తూ ప్రజల ఆదాయానికి గండి కొడుతున్నారని విమర్శించారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి యేషాల గంగాధర్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు బోధన్, సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని హామీ ఇచ్చిన ఎంపీ ధర్మపురి అరవింద్, ప్రభుత్వ సలహాదారులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఇప్పుడు మాట మార్చారని ధ్వజమెత్తారు. విదేశాల్లో పెట్టుబడుల కోసం ప్రచారం చేసే పాలకులు, స్వదేశంలో ఉన్న పరిశ్రమలను మూసివేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతున్నారని ఆరోపించారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ది వెంకట రాములు మాట్లాడుతూ.. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ జాతాలో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, రైతు సంఘం నేతలు మటపతి గంగాధరప్ప, పులి ముత్తన్న, దాసి గోపి, కుప్పిరియాల బాలయ్య, పత్రి ఎల్లయ్య, దండు సాయిలు, నాగలక్ష్మి, సావిత్రి, ఫ్యాక్టరీ కార్మికులు దాసి రవి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ సంక్షేమ సంస్థ 30 వ వార్షికోత్సవం






**ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్, జనవరి 18 డిడి9వార్త న్యూస్ :-** పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు, పదవిలో కొనసాగుతున్న ఉపాధ్యాయులు కల్సి ఉపాధ్యాయులకు ఎటువంటి ఆపద వచ్చిన యెడల అందుబాటులో మేము సహచర ఉపాధ్యాయులం తోడుగాఉన్నామని 30సంవత్సరాల నాడు బోథ్ నియోజక వర్గంలోని సొనాలమండలకేంద్రంలో ఉపాధ్యాయ సంక్షేమ సంస్థను ఏర్పాటు చేసి ప్రతీ నెల పొదుపు చేసి ఆపదలో ఉన్నతోటి ఉపాధ్యాయసోదరులకు చేదోడు, వాదోడుగా ఈ సంస్థ విజయవంతంగా పని చేస్తూ కొనసాగిస్తున్నారు. ఉపాధ్యాయ సోదరులే కాకుండా సొనాల గ్రామస్తులకు కూడా వీరు సహాయపడుతూ వస్తున్నారను కొండి. ఇందులో భాగంగాఆదివారం రోజు సొనాల గ్రామంలో ఉపాధ్యాయ సంక్షేమ సంస్థ యొక్క30వవార్షికోత్సవం జరిపి ఉపాధ్యాయ సమ్మేళనం జరిపారు. అనంతరం ఇటీవల పదవి విరమణ చేసిన ఉపాధ్యాయ సోదరులు గాజుల పోతన్న,బి. కంటి అంబయ్య, కే.దశరథ్, బైరిమహేందర్, తదితరులను ఉపాధ్యాయ సంక్షేమ సంస్థ తరపున సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రామగిరి ప్రకాష్ పలువురు కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి స్వర్గీయ ఏలేటి మహిపాల్ రెడ్డి వర్ధంతి











**నిజామాబాద్ జిల్లా జనవరి 18(డీడీ9 వార్త) :** మాజీ అటవీ శాఖ మంత్రి స్వర్గీయ ఏలేటి మహిపాల్ రెడ్డి 36వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఆర్మూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తాలో ఉన్న మహిపాల్ రెడ్డి విగ్రహానికి ఆయన సతీమణి, మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ, కుమారుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం తన స్వగ్రామమైన చౌట్ పల్లిలోని ఆయన సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మహిపాల్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని స్మరించుకున్నారు. 1976లో యువజన కాంగ్రెస్ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆయన, కోనాపూర్ సర్పంచ్‌గా, భీమ్‌గల్ సమితి అధ్యక్షునిగా పనిచేశారు. ఎన్టీఆర్ పిలుపుతో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన, 1985లో ఆర్మూర్ శాసనసభ్యునిగా విజయం సాధించి రాష్ట్ర అటవీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. మంత్రిగా ఉన్న కాలంలో ఎంతోమంది పేదలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. 1992లో ఆయన అకాల మరణం చెందే వరకు ప్రజల కోసమే తపించారని గుర్తు చేసుకున్నారు. మహిపాల్ రెడ్డి ఆశయ సాధనలో భాగంగా ఆయన సతీమణి అన్నపూర్ణమ్మ ఎమ్మెల్యేగా సేవలందించగా, కుమారుడు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి వైద్యునిగా, రాజకీయ నాయకునిగా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నోముల నర్సారెడ్డి, జనరల్ సెక్రెటరీ నిమ్మల శ్రీనివాస్, కమ్మర్‌పల్లి మండల అధ్యక్షుడు బద్దం రమేష్, మాజీ కౌన్సిలర్ జీవీ నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు మల్కన్నగారి మోహన్, ఏలాల వెంకట్ రెడ్డి, సతీష్ రెడ్డి, నిరంజన్, సంతోష్ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ జీవనం ప్రతిబింబించేలా ముగ్గులు

**కోడేరు, జనవరి 18** పల్లెటూ రి సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సంక్రాంతి ముగ్గులు అద్భుతంగా చూ పించారని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నా రు. ఆదివారం మండల పరి ధిలోని నర్సాయిపల్లి గ్రా మంలో సంక్రాంతి సంద ర్భంగా ముగ్గుల పోటీలు, క్రికెట్, ట్రాక్టర్ రివర్స్ పోటీలలో విజేతలకు బ హుమతులు అందజేశారు. ఆయన మాట్లాడు తూ ఇక్కడ వేసిన ముగ్గులు అన్ని మతాలతో కలిసిన భారత సంస్కృతిని ప్రతిబింబించేలా ఉ న్నాయని అన్నారు. ఆకాశంలో చుక్కలను నేల మీదకు దించి సమాజంలో అందరు కలిసి ఉండాలని సందేశాన్నిస్తూ వేసిన ముగ్గు ఎంతో అందంగా ఉందని అభిప్రాయపడ్డారు. సర్పంచు ఎండీ ఖాజాబేగం, మాజీ సర్పంచులు సత్యంయాదవ్, ఎండీ అన్వర్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ జంబుల బిచ్చారెడ్డి, పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే ఊరుకోం



**కోదాడ :** కోదాడ నియోజకవర్గం ప్రజలంతా తమ కుటుంబ సభ్యులేనని నమ్మబలికి.. ఎమ్మెల్యే గెలిచిన తర్వాత తమ సమస్యలు చెప్పుకుందామంటే నెలకు మూడు సార్లైనా ప్రజలకు దర్శనం ఇవ్వడం లేదని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ (దీశీశ్రీశ్రీఖఎ మీఖశ్రీశ్రీఖఋఖష్ట్ర్ఖఋఖజ) తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఆదివారం కోదాడలో తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ కోదాడ పట్టణంతోపాటు మండలానికి ఒక షాడో ఎమ్మెల్యే తయారై ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారులతో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు.పోలీసుల చిత్రహింసలతోనే దళిత బిడ్డ రాజేష్ దుర్మరణం పాలయ్యారని, అసలు దోషి సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయలేదని, ఆయనను ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తం కాపాడుతున్నారని బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. రాజేష్ మృతికి చిత్రహింసలే కారణమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధారాలు బహిర్గతం చేసినప్పటికీ ఎస్సైని సస్పెండ్ చేయకపోవడం శోచనీయమని ఆయన తెలిపారు. రాజేష్ మృతికి కారణమైన వారికి శిక్ష పడేంత వరకు దళిత ఉద్యమాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన వెల్లడించారు.
బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల అభివృద్ధి చెందిందని మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు. నాడు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో తాను శంకుస్థాపనలు చేసి పూర్తిచేసిన అభివృద్ధి పనులకు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులు ప్రారంభోత్సవాలు చేస్తున్నారని, ఈ రెండు సంవత్సరాల్లో కోదాడలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని ఉదాహరణలతో సహా ఆయన వివరించారు. నియోజకవర్గంలోని బేతవోలు నారాయణ గూడెం. తదితర గ్రామాల్లో పోలీసుల అక్రమంగా తమ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడంతోపాటు దాడులు నిర్వహించారని ఆయన మండిపడ్డారు. దాడులు, ఉద్యమాలు తమకు కొత్త కావని, విద్యార్థి దశ నుంచే ఉద్యమాల నుంచి ఎదిగానని, ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. తమ పార్టీ కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో తనకు తెలుసునని, పోలీసులు అధికార పార్టీకి తాబేదారులుగా మారితే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.ముడుపులు ఎవరికోసంకోదాడ పట్టణ స్టేషన్ అధికార పార్టీకి కార్యాలయంగా మారిందని, అకారణంగా ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మల్లయ్య యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇసుక మట్టి మాఫియాలకు, వైన్ షాపు యజమానులకు అండగా ఉంటూ దండుకుంటున్న ముడుపులు ఎవరికోసమని ఆయన అసహనం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే ప్రత్యక్ష ఉద్యమం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. కోదాడ మున్సిపాలిటీ అవినీతి కంపులో కొట్టుమిట్టాడుతుందని, పాలన గాడి తప్పిందన్నారు.. తీర్మానాలు లేకుండా కోటి రూపాయల అవినీతి జరిగినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. మున్సిపాలిటీ కొత్త భవనానికి మార్చేందుకు రవాణాకు రూ.25 లక్షలు బిల్లు వేసి అవినీతి చేసినప్పటికీ పట్టించుకున్న దిక్కు లేదని యల్లయ్య యాదవ్ అన్నారు.ఆర్డీఓ చొరవ తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తక్షణమే లబ్ధిదారులకు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రీన్ ట్రిబ్యునల్ నోటీసులతో కోదాడ పట్టణంలో నిరుపేదలు భయభ్రాంతులకు గురవుతుంటే.. తాము భరోసా ఇచ్చామని, తాము వెళ్లేదాకా ఎమ్మెల్యేకి ఈ విషయం తెలియకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. కోదాడ పట్టణంతోపాటు నియోజకవర్గంలో జరిగిన అవినీతి అభివృద్ధిపై తాము బహిరంగ చర్చకు సిద్ధమని, కానీ, అనామకులతో మాత్రం కాదని తేల్చి చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు ఎస్కే నయీమ్ పైడిమరి సత్యబాబు, జానకి రామాచారి. దేవ బత్తిని సురేష్, తొగరు రమేష్, నర్సిరెడ్డి, ఉపేందర్, శివాజీ, భాగ్యమ్మ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెరుగుదల : ఎమ్మెల్యే రామారావు పటేల్



**కుభీర్ :** క్రీడలు మానవ జీవితానికి శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతాయని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలం బెల్గాం తండాలోని దాజీరావు క్రీడా ప్రాంగణంలో స్వర్గీయ దాజీరావు పటేల్ స్మారక క్రికెట్ టోర్నీ ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులకు అందజేశారు.ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం పెరుగుతుందని, క్రమశిక్షణ, జట్టుకృషి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. తద్వారా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే శక్తిని, సానుకూల దృక్పథాన్ని ఇస్తాయన్నారు. సంపూర్ణ ఆరోగ్య, మానసిక వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు తోడ్పడతాయని, యువత క్రీడలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. దాజీరావు సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.అనంతరం విన్నర్ ఆఫ్ టీమ్ గా నిలిచిన బెల్గాం తండా జట్టుకు రూ. 21 వేల నగదు, షీల్డ్, రన్నరప్‌గా నిలిచిన భైంసా జట్టుకు రూ. 11వేల నగదు, షీల్డ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్, ఆత్మ చైర్మన్ సిద్ధంవార్ వివేకానంద, సర్పంచులు బందెల సత్యనారాయణ, మాన్కూరు సంజీవ్, జాదవ్ గోకుల్ దాస్, గోవర్ధన్, మాజీ వైస్ ఎంపీపీలు బాలాజీ పటేల్, బందెల శంకర్, వి. మోహన్, వడ్నం నాగేశ్వర్, ప్యా, డాక్టర్ పి. సంతోష్ కుమార్, ఏషాల దత్తాత్రి, శేఖర్, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

# ఇదే పూరి జీవితంలో సక్సెస్ మంత్రం మీరు ఫాలో అయితే



ప్రముఖ చిత్ర దర్శకుడు పూరి జగన్నాథ్ తన విజయ రహస్యం, స్ఫూర్తిదాయక పనితీరు గురించి ఒక ఆసక్తికరమైన అంశాన్ని పంచుకున్నారు. ఆయన ఖాళీగా ఉండటాన్ని అస్సలు ఇష్టపడరట. ఖాళీగా ఉంటే రాత్రి నిద్ర కూడా పట్టదని, నిరంతరం ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండటమే తన అలవాటు అని ఆయన వెల్లడించారు. పూరి జగన్నాథ్ దినచర్య తెల్లవారుజామునే మొదలవుతుంది. తన డ్రైవర్, ఇతర సిబ్బంది కంటే ముందే నిద్రలేచి పనులలోకి దిగుతానని ఆయన తెలిపారు. ఐదు గంటలకు అలారం పెట్టుకున్నా, అరగంట ముందే లేచి ఐదు ఎప్పుడు అవుతుందా అని ఎదురుచూస్తుంటానని ఆయన పేర్కొన్నారు. ఈ నిరంతర పనిచేయాలనే తత్వం తనను ఎప్పుడూ చురుకుగా ఉంచుతుందని, దీనివల్ల జబ్బులు, జ్వరాలు దరిచేరవని ఆయన గట్టిగా నమ్ముతారు. పని చేయడం ద్వారా లభించే శక్తి, ఆరోగ్యం తనను ఎప్పుడూ ఉత్సాహంగా ఉంచుతాయని పూరి జగన్నాథ్ అభిప్రాయపడ్డారు. ఈ పని పట్ల నిబద్ధతే ఆయన విజయానికి ప్రధాన కారణాలలో ఒకటిగా చెబుతుంటారు.కాగా ప్రస్తుతం విజయ్ సేతుపతితో స్లమ్ డాగ్ అనే సినిమా తెరకెక్కిస్తున్నారు పూరి జగన్నాథ్. ఈ సినిమాతో ఆయన బౌన్స్ అవ్వాలని ఇండస్ట్రీ వర్గాలతో పాటు అభిమానులు కోరుకుంటున్నారు.

# రికార్డింగ్ రూమ్ టు మేకప్ రూమ్



తెలుగు సినీ ఇండస్ట్రీలో ఆయన మ్యూజిక్ వినిపిస్తే చాలు థియేటర్లు దద్దరిల్లిపోవాల్సిందే. తనదైన స్టెప్పులతో స్టేజ్ మీద మ్యాజిక్ చేసే ఈ రాక్ స్టార్, ఇప్పుడు వెండితెరపై హీరోగా విశ్వరూపం చూపించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటివరకు కేవలం స్వరాలనే నమ్ముకున్న ఈ స్టార్ కంపోజర్, ఇప్పుడు మేకప్ వేసుకుని కెమెరా ముందుకు వస్తున్నారు. ఆయన మాత్రమే కాదు, టాలీవుడ్‌ను ఊపేస్తున్న మరో సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ కూడా చాలా కాలం తర్వాత మళ్ళీ నటుడిగా పలకరించబోతున్నారు.రాక్ స్టార్ హీరోగా 'ఎల్లమ్మ'.చాలా కాలంగా టాలీవుడ్ సర్కిల్స్‌లో ఒక వార్త గట్టిగా వినిపిస్తోంది. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నారని అందరూ అనుకున్నదే ఇప్పుడు నిజమైంది. 'బలగం' సినిమాతో దర్శకుడిగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వేణు ఎల్దండి, ఈ ప్రాజెక్టును తెరకెక్కిస్తున్నారు. నిజానికి ఈ కథను కొందరు హీరోలు రిజెక్ట్ చేసినప్పటికీ, వేణు మాత్రం దేవిశ్రీప్రసాద్ అయితేనే ఈ పాత్రకు న్యాయం చేస్తారని నమ్మారు.'ఎల్లమ్మ' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాతో డీఎస్పీ తనలోని నటుడిని పరిచయం చేయబోతున్నారు. సంగీత దర్శకుడిగానే కాకుండా మంచి డాన్సర్‌గా పేరున్న ఆయన, ఈ చిత్రంతో ఏ స్థాయి పర్ఫార్మెన్స్ చూపిస్తారోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.తమన్ రీ-ఎంట్రీ.. రెహమాన్ కొత్త అవతారం.ఈ జాబితాలో మరో సెన్సేషన్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ పేరు కూడా వినిపిస్తోంది. గతంలో 'బాయ్స్' చిత్రంతో నటుడిగా మెరిసిన తమన్, చాలా కాలం తర్వాత మళ్ళీ ముఖానికి మేకప్ వేసుకోబోతున్నారు. ఆయనతో పాటు ఆస్కార్ గ్రహీత ఏఆర్ రెహమాన్ కూడా ఒక క్రేజీ ప్రాజెక్టుతో నటుడిగా, దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. 'మూన్ వాక్' అనే చిత్రంలో రెహమాన్ తన కొత్త అవతారాన్ని చూపించనున్నారు. ఇలా టాప్ మ్యూజిక్ డైరెక్టర్లంతా ఒకేసారి హీరోలుగా మారి అదృష్టాన్ని పరీక్షించుకోవడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.కోలీవుడ్ దారిలో టాలీవుడ్.తమిళ చిత్ర పరిశ్రమలో మ్యూజిక్ డైరెక్టర్లు హీరోలుగా మారి బ్లాక్ బస్టర్ హిట్లు కొట్టడం మనం చూస్తూనే ఉన్నాం. విజయ్ ఆంటోని 'బిచ్చగాడు' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేయగా, జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా ఫుల్ బిజీ అయిపోయారు. ఇప్పుడు అదే బాటలో తెలుగు కంపోజర్స్ కూడా ప్రయాణం మొదలుపెట్టారు. కేవలం మ్యూజిక్ రూమ్‌కే పరిమితం కాకుండా, వెండితెరపై కూడా సత్తా చాటగలమని వీరు నిరూపించడానికి సిద్ధమవుతున్నారు. మరి ఈ సంగీత సామ్రాజ్య అధినేతలు వెండితెరపై హీరోలుగా ఎంతవరకు మెప్పిస్తారో చూడాలి.

# వారెవ్వా..! ఐశ్వర్య రాజేష్ క్యూట్ ఫోటోలకు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే




త మి ళ్ ఇండస్ట్రీ నుంచి వచ్చి తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల ముద్దుగుమ్మ ఐశ్వర్య రాజేష్. కౌసల్య కృష్ణమూర్తి అనే సినిమాతో హీరోయిన్ గా తెలుగులోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా మిస్ మ్యాచ్, వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్, రిపబ్లిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా అలరించింది.తమిళ్ ఇండస్ట్రీ నుంచి వచ్చి తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల ముద్దుగుమ్మ ఐశ్వర్య రాజేష్. కౌసల్య కృష్ణమూర్తి అనే సినిమాతో హీరోయిన్ గా తెలుగులోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. తమిళ్ ఇండస్ట్రీ నుంచి వచ్చి తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల ముద్దుగుమ్మ ఐశ్వర్య రాజేష్. కౌసల్య కృష్ణమూర్తి అనే సినిమాతో హీరోయిన్ గా తెలుగులోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా మిస్ మ్యాచ్, వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్, రిపబ్లిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా అలరించింది. అదే విధంగా తమిళ్ లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ అందాల తార.ఆతర్వాత వరుసగా మిస్ మ్యాచ్, వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్, రిపబ్లిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా అలరించింది. అదే విధంగా తమిళ్ లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ అందాల తార.గతంలో చైల్డ్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ .. రాంబంటు అనే సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ ముద్దుగుమ్మ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. గతంలో చైల్డ్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ .. రాంబంటు అనే సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ ముద్దుగుమ్మ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. గత ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో వెంకటేష్ హీరోగా నటించగా.. ఆయన భార్యగా ఐశ్వర్య రాజేష్ నటించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత ఐశ్వర్య పేరు మారుమ్రోగింది. గత ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో వెంకటేష్ హీరోగా నటించగా.. ఆయన భార్యగా ఐశ్వర్య రాజేష్ నటించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత ఐశ్వర్య పేరు మారుమ్రోగింది. సినిమాలతో ఈ చిన్నది పెద్దగా బిజీగా ఉండటం లేదు కానీ సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో ఆకట్టుకుంటుంది. గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తుంది. నెటిజన్స్ ఈ ముద్దుగుమ్మ అందానికి ఫిదా అవుతున్నారు. సినిమాలతో ఈ చిన్నది పెద్దగా బిజీగా ఉండటం లేదు కానీ సోషల్ మీడియాలో మాత్రం ఓ లో ఆకట్టుకుంటుంది. గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తుంది. నెటిజన్స్ ఈ ముద్దుగుమ్మ అందానికి ఫిదా అవుతున్నారు.

# నాగార్జున, అమల లవ్‌స్టోరీ టాప్ సీక్రెట్ ఇదే




నటుడు సురేష్ చక్రవర్తి తన ఇంటర్వ్యూలో కీలక విషయాలను పంచుకున్నారు. నటి అమల అక్కినేనితో తనకున్న అనుబంధం, ఆమె అరంగేట్రం, నాగార్జునతో లవ్ స్టోరీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సురేష్ చక్రవర్తి అమల అక్కినేనికి సొంత అన్నయ్య కానప్పటికీ, ఇండస్ట్రీలో ఆమెకు అన్నయ్యగా, మేనేజర్‌గా ఉండేవారు. ఆమెను తన సొంత చెల్లెలిగా భావించానని.. ఐదారు సంవత్సరాల పాటు ఒకే ఇంట్లో కలిసి జీవించామని చెప్పారు. ఇక అమల సినీ అరంగేట్రం గురించి మాట్లాడుతూ.. దర్శకుడు టి. రాజేందర్ తన సినిమా కోసం ఒక నటి కోసం చూస్తున్నప్పుడు.. తానే అమలను సిఫార్సు చేశానన్నారు. మొదట నటించడానికి అమల ఆసక్తి చూపించాడు. కానీ తానే ఆమెను ఒప్పించాను. ఒకసారి అమల షూటింగ్‌కు రాలేనని టెలిగ్రామ్ పంపింది.ఆ సమయంలో ఆమె మనసు మార్చేందుకు దర్శకుడు రాజేందర్ తన సాయం కోరారని సురేష్ అనంరు. ఇక అప్పుడే తన స్నేహితుడు జగపతిబాబు సహాయంతో విశాఖపట్నంలో అమల ఎక్కడుందో కనిపెట్టాం. అమల రోడ్డు పక్కన ఒక కుక్కకు ఫుడ్ తినిపిస్తూ కనిపించింది. ఆమె జంతువుల పట్ల చూపించే ప్రేమను అప్పుడే అర్థం చేసుకున్నాం. అప్పటి నుంచి ఇప్పటిదాకా.. ఆమె అలానే ఉంది. ఎంత పేరు, ప్రతిష్టలు పెరిగినా.. సామాన్యంగా తన జీవితాన్ని సాగిస్తోందని అమల సింప్లిసిటీని పొగిడారు సురేష్.సొంతూరిలోనే సింపుల్ వ్యాపారం.. నెలకు రూ. లక్ష పక్కా..అమల ఓ ఇంట్రోవర్ట్. తన మనసులోని మాటను ఎక్కువగా బయటపెట్టదు. నాగార్జున, అమల లవ్ స్టోరీ గురించి తనకు ముందుగా తెలియదు. నాగార్జుననే అమలకు మొదట ప్రపోజ్ చేసి ఉంటారని తాను భావిస్తున్నానని సురేష్ అన్నారు. అమల సింప్లిసిటీ, డౌన్ టు ఎర్త్ స్వభావం, డబ్బుపై ఆసక్తి లేకపోవడం, జంతువుల పట్ల ప్రేమ లాంటి లక్షణాలతోనే నాగార్జున ఆమెను ఇష్టపడి ఉంటారని సురేష్ తెలిపారు. అక్కినేని కుటుంబంలోకి వెళ్ళిన తర్వాత కూడా.. అమలతో తనకున్న బంధం కొనసాగుతోందని.. తాను కెరీర్ పరంగా బిజీ కావడం, ఆ తర్వాత ఆస్ట్రేలియాకు వెళ్ళడం వల్ల తరచుగా కలవడం కుదరట్లేదని వివరించారు.

# అలా అడిగితే భూమిక నన్ను కొడుతుందేమో అనుకున్నా



తెలుగు సినీప్రియులకు డైరెక్టర్ గుణశేఖర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఇప్పటివరకు తెలుగులో ఎన్నో విభిన్న కథలను తెరకెక్కించారు. రుద్రమదేవి, శాకుంతలం వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు. చివరగా సమంత ప్రధాన పాత్రలో శాకుంతలం మూవీతో అడియన్స్ ముందుకు వచ్చారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రానికి ఆశించిన స్థాయిలో రివ్యూస్ రాలేదు. దీంతో కొన్నాళ్లు గ్యాప్ తీసుకుని.. ఇప్పుడు మూడేళ్ల తర్వాత యుఫోరియా సినిమాను రూపొందిస్తున్నారు. ఇందులో సీనియర్ హీరోయిన్ భూమిక, సారా అర్జున్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ మూవీ ఫిబ్రవరి 6న థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ట్రైలర్ రిలీజ్ చేసింది చిత్రయూనిట్. ఈ క్రమంలోనే డైరెక్టర్ గుణశేఖర్ ఆసక్తికర కామెంట్స్ చేశారు.ఎక్కువ మంది చదివినవి : చాఖ్తీవంం ఝుంఱ: ఉదయాన్నే 4 గంటలకు ఆ పనులు చేస్తా.. నా ఫిట్నెస్ సీక్రెట్స్ ఇవే.. హీరోయిన్ రాశి.యుఫోరియా సినిమా ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుందని అన్నారు. కొత్త వాళ్లతోనే ఈ సినిమా చేయాలని దాదాపు ఆరు నెలలపాటు ఆడిషన్స్ చేశామని.. 20 మంది వరకు కొత్తవారిని తీసుకున్నామని.. ఎలాంటి రికమండేషన్ లేకుండా కేవలం ఆడిషన్స్ చేసి టాలెంట్ చూసి సెలక్ట్ చేసినట్లు చెప్పారు. సినిమాలో 17 ఏళ్ల అమ్మాయి పాత్ర అవసరమైందని.. కథ వింటున్నప్పుడే పొన్నియన్ సెల్వన్ మూవీ చేసిన సారా అర్జున్ బాగుంటుందని తన కూతురు నీలిమ చెప్పిందని అన్నారు. సారా అర్జున్ చాలా మెచ్యూర్ గా ఆలోచిస్తుందని.. సినిమా గురించి చెప్పగానే వాళ్ల నాన్న ఒకే చేశారని తెలిపారు. ఇక తర్వాత ఈ సినిమాలో భూమిక తల్లి పాత్రలో కనిపించనుందని అన్నారు."వింధ్య పాత్ర సినిమాకు బ్యాక్ బోన్. ఆ పాత్ర కోసం ఎవరిని తీసుకుందామని ఆలోచించగా.. భూమిక బాగుంటుందని మా అమ్మాయి చెప్పింది. కానీ నేను వద్దన్నాను. ఎందుకంటే భూమికను తల్లిగా చూడడం నాకు ఇష్టం లేదు. భూమిక అంటే నా స్వప్న (ఒక్కడు సినిమాలో భూమిక పాత్ర పేరు). అలాంటి అమ్మాయి 17 ఏళ్ల కుర్రాడికి తల్లి ఏంటీ అనిపించింది. కానీ ఆ పాత్రకు ఆమె న్యాయం చేయగలదు అనిపించింది. ముందుగా తల్లి క్యారెక్టర్ అని అడిగితే భూమిక నన్ను కొడుతుందేమో అనుకున్నా.. భయపడతూనే అడిగాను. స్క్రిప్ట్ చదివి ఒకే చెప్పింది" అని అన్నారు.

# రూ.1200కోట్ల హీరోయిన్ మనసు దోచిన టాలీవుడ్ హీరో!



భారీ హిట్ సినిమాలో తన నటనతో అందరినీ మంత్రముగ్ధులను చేసిన ఆ బ్యూటీ, ఇప్పుడు టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమైంది. ఈ క్రమంలో తన మనసులోని మాటను బయటపెట్టి అభిమానులకు పెద్ద సర్ప్రైజ్ ఇచ్చింది. తెలుగులో తన ఫేవరెట్ హీరో ఎవరో వెల్లడిస్తూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఆ 1200 కోట్ల భామ ఎవరో, ఆమె మనసు గెలుచుకున్న ఆ టాలీవుడ్ స్టార్ ఎవరో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. ఆ నటి మరెవరో కాదు.. 'దురంధర్ణ సెన్సేషన్ సారా అర్జున్.భారీ చిత్రాల దర్శకుడు గుణశేఖర్ సరికొత్త నటీనటులతో తెరకెక్కించిన తాజా యాక్షన్ థ్రిల్లర్ 'యుఫోరియా'. ఫిబ్రవరి 6న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా సారా మాట్లాడుతూ తన వ్యక్తిగత ఇష్టాలను పంచుకున్నారు. అందులో భాగంగా తన ఫేవరెట్ హీరో విజయ్ దేవరకొండ అని తెలిపి అందరినీ ఆశ్చర్యపరిచారు. రౌడీ స్టార్ పై తనకున్న అభిమానాన్ని చాటుకోవడంతో విజయ్ ఫ్యాన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో పండగ చేసుకుంటున్నారు.సారా అర్జున్ 'యుఫోరియా' సినిమాను ఏడాది క్రితమే అంగీకరించారు. అయితే ఈ సినిమా వాయిదాలు పడుతూ వస్తుండగా, ఈలోపే ఆమె నటించిన బాలీవుడ్ మూవీ 'దురంధర్ణ విడుదలైంది. ఆ సినిమా ప్రపంచవ్యాప్తంగా అంచనాలకు మించి 1200 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి సారా అర్జున్ క్రేజ్‌ను స్కై హైకి తీసుకెళ్లింది. ఇప్పుడు అదే క్రేజ్‌తో ఆమె టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతుండటంతో 'యుఫోరియా'పై అంచనాలు భారీగా పెరిగాయి.డ్రగ్స్? మాఫియా నేపథ్యంలో.ఈ సినిమా కేవలం రొమాంటిక్ డ్రామా మాత్రమే కాదు, సమాజంలో కుర్రకారును వేధిస్తున్న డ్రగ్స్ సమస్య చుట్టూ సాగే పవర్‌ఫుల్ థ్రిల్లర్. కంటికి రెప్పలా కాపాడుకున్న కొడుకు డ్రగ్స్ వలలో చిక్కుకుంటే, ఆ తల్లి తన బిడ్డను కాపాడుకోవడానికి చేసే పోరాటమే ఈ సినిమా అని ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. భూమికా చావ్లా తల్లి పాత్రలో కనిపిస్తుండగా, సారా అర్జున్ ఒక కీలక పాత్రలో మెప్పించబోతున్నారు. గుణశేఖర్ మార్క్ టేకింగ్ ఈ సినిమాలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.గ్లోబల్ స్థాయిలో హిట్ అందుకున్న సారా అర్జున్, ఇప్పుడు టాలీవుడ్ ఎంట్రీతో ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి. తన ఫేవరెట్ హీరో విజయ్ దేవరకొండతో భవిష్యత్తులో ఆమె జంటగా నటించే అవకాశం వస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి డ్రగ్స్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ 'యుఫోరియా' గుణశేఖర్‌కు పూర్వవైభవం తీసుకువస్తుందో లేదో తెలియాలంటే ఫిబ్రవరి 6 వరకు ఆగాల్సిందే.